# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 95 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 2-7-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.





## సుప్రీంకోర్టు ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు..!

- భర్తీ చేసే పోస్టుల్లో ఎస్సీ వర్గాలకు 15 శాతం,ఎస్టీ వర్గాలకు 7.5 శాతం కోటా

న్యూఢిల్లీజూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్): 75 చరిత్ర సంవత్సరాల చరిత్ర కలిగిన దేశ సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. తొలిసారిగా సిబ్బందికి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సిబ్బంది ప్రత్యక్ష నియామకం, పదోన్నతులను కల్పించేందుకు మొదటిసారిగా అధికారిక రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. దాంతో సుప్రీంకోర్టులో నాన్-జ్యుడీషియల్ పోస్టులకు ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందనున్నారు. సుప్రీంకోర్టు రిజర్వేషన్ విధానం 23 జూన్

-మిగతా 2 లో



### పాశమైలారం ఘటనపై

# సీఎం సీరియస్

### ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకోండి

- ఇకముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకోండి
- గతంలో ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి
- ప్రమాదస్థలాన్ని పరిశీలించి.... అధికారులతో సీఎం సమీక్ష

సంగారెడ్డి,జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్): పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవా లన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు,

-మిగతా 2 లో





## పాశమైలారం ఘటన దురదృష్టకరం

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి
సహాయక చర్యలు పరిశీలించి బాధితులకు పరామర్శ
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటన

సంగారెడ్డి, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్): పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 48 మంది మృతదేహాలు సంఘటన స్థలంలో లభ్యమయ్యాయని చెప్పారు. ఇంకా 11 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందన్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి తెలిపారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలో ఘటన స్థలాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కొత్త

-మిగతా 2 లో

### ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే

# ఈ స్థాయికి

### బీజేపీలో పాత, కొత్త భేదం లేదు

- కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి
- స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం
- యువత ,మహిళలు పార్టీలోకి రావాలి
- కాంగ్రెస్ ఫేక్ యూనివర్సిటీని ఎదుర్కొంటాం
- బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు





హైదరాబాద్ జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి

-మిగతా 2 లో



### పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో

## ప్రైవేటుకు ప్రోత్సాహం

- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినేట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్): పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది.

-మిగతా 2 లో



### కేసీఆర్ హయాంలోనే

## బనకచర్లకు శ్రీకారం

- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్

హైదరాబాద్ జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి

-మిగతా 2 లో



### పసి పిల్లలతో వ్యాపారం..

# రంగంలోకి స్పెషల్ ఫోర్స్

### నిరుపేద కుటుంబాలే ఆ గ్యాంగుల టార్గెట్

"నీలగిరి ఎక్స్ ప్రెస్" టీం ప్రత్యేక నిఘా

- ముందుగా వారితో పరిచయాలు
- చిన్నాచితక సాయాలు చేసి మంచివారిలా నటిస్తున్న వైనం
- పోషణ కోసం అష్టకష్టాలు పడుతున్నారు కదా ! అంటూ సానుభూతి
- అడ్వాన్సుగా కొంత డబ్బు తల్లిదండ్రుల చేతుల్లో
- పదిహేనేళ్ల పైబడి వయసున్న బాలికలను వ్యభిచార కూపంలోకి
- బాలురను వెట్టి కార్మికులుగా
- ఇలా యేటా వందల సంఖ్యలో బాలబాలికలను రాష్ట్రాలు దాటిస్తున్నారా..?

హైదరాబాద్,జులై 01 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ) నిరుపేద కుటుంబాలే ఆ గ్యాంగుల టార్గెట్ ముందుగా వారితో పరిచయాలు ఏర్పరుచుకుంటారు. చిన్నాచితక సాయాలు చేసి మంచివారిలా నటిస్తారు. ఆ తరువాత కుటుంబ పోషణ కోసం అష్టకష్టాలు

-మిగతా 8 లో





## రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాలు.

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్ జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ, రేపు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రం అంతటా ఆకాశం మేఘావృతమై ఉన్నదని పేర్కొంది. ఈ నెల 3, 4 తేదీల్లో వర్ష తీవ్రత మరింత పెరిగే అవకాశముందని చెప్పింది.కాగా నగరంలో గత రాత్రి భారీ వర్షం పడింది. పంజాగుట్ట, లక్డీకాపూల్, మలక్‌పేట, యూసుఫ్‌గూడ,

-మిగతా 2 లో

# పాశమైలారం ఘటనపై సీఎం సీరియస్

(మొదటి తరువాయి)
మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

## స్వల్పంగా తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర..




**న్యూఢిల్లీ**
వంట గ్యాస్ వినియోగదారులు స్వల్ప ఊరట లభించింది. ప్రతి నెల ఒకటో తేదీన గ్యాస్ సిలిండర్ ధరలను సవరిస్తున్న దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు.. తాజాగా వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్ ధరలను తగ్గించాయి. 19కేజీల కమర్షియల్ సిలిండర్ ధరను రూ.58.50 మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. సవరించిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.1723 నుంచి రూ.1665కు చేరింది. కోల్‌కతాలో రూ.1769, చెన్నైలో రూ.1822.50గా ఉన్నది. గత నెల కూడా రూ.24 మేర సిలిండర్ ధర తగ్గిన విషయం తెలిసిందే.కాగా, గృహావసరాలకు ఉపయోగించే 14 కేజీల సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ప్రస్తుతం ఒక్కో సిలిండర్ ధర రూ.855.50గా ఉన్నది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.50 పెరిగిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వాటి రేట్లు యధాతథంగా కొనసాగుతున్నాయి.

## జులై 11న అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై నివేదిక

**హైదరాబాద్**
అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు నివేదిక జులై 11 నాటికి విడుదల కానుంది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అంతా మరణించారు. నేలపై ఉన్న మరో 34 మంది చనిపోయారు. వచ్చే వారం విడుదల కాబోయే ప్రాథమిక రిపోర్టు కీలకంగా మారబోతోంది. 4-5 పేజీల నిడివి ఉంటుందని భావిస్తున్న ఈ డాక్యుమెంట్‌లో ప్రమాదం జరగడానికి గల కారణాలతో సహా అనేక కీలక విషయాలు ఉండనున్నాయి. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ మార్గదర్శకాల ప్రకారం, ప్రమాదం జరిగిన 30 రోజుల్లోపు భారతదేశం ప్రాథమిక నివేదికను దాఖలు చేయాల్సి ఉంటుంది. ప్రమాదం తర్వాత వైమానిక రంగ నిపుణులు చెబుతున్న దాని ప్రకారం.. విమానానికి కావాల్సిన శక్తి ఇంజన్ల నుంచి రాలేదని, ఫలితంగా టేకాఫ్ కాలేకపోయిందని చెప్పారు.

## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

(మొదటి తరువాయి)
ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. వీటిలో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ), పరిశోదన-అభివృద్ధి-ఆవిష్కరణ , జాతీయ క్రీడావిధానం 2025, తమిళనాడులో కీలక మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టు ఉన్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిశోధానాభివృద్ధి, ఆవిష్కరణ రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రీసెర్చ్ డవలప్‌మెంట్ అండ్ ఇన్నొవేషన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.1 లక్ష కోట్లు కేటాయించింది. ఇజ్రాయెల్, యూఎస్, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన గ్లోబల్ మోడల్స్‌ను అధ్యయనం చేసి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన అంతర్జాతీయ రోడ్‌మ్యాప్ ఆధారంగా ఈ స్కీమ్ ఉంటుంది. ప్రైవేటు రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్టు తెలిపింది. ఈ పథకం కింద ఆర్డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ, వడ్డీరహిత దీర్ఘకాలిక ÷నాన్సింగ్ అందించనున్నారు. మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఎల్ఐ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది.

గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం-2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు.

# ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి

(మొదటి తరువాయి)
పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి‘ అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు..!

(మొదటి తరువాయి)
2025 నుంచి అమలులోకి తీసుకువచ్చింది. ఇది భారత సుప్రీంకోర్టులో పరిపాలనా పనితీరులో భారీ మార్పునకు సంకేతంగా నిలుస్తున్నది.అయితే, ఈ రిజర్వేషన్లు న్యాయమూర్తులకు వర్తించదు. రిజిస్ట్రార్, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్, అసిస్టెంట్ లైబ్రేరియన్, జూనియర్ కోర్ట్ అసిస్టెంట్, ఛాంబర్ అటెండెంట్ తదితర పోస్టులకు మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుంది. సుప్రీంకోర్టులో రిజర్వేషన్ కింద మూడు కేటగిరిలు ఉంటాయి. అవి ఎస్సీ, ఎస్టీ, నాన్ రిజర్వ్డ్. రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ సంస్థలు, వివిధ హైకోర్టుల్లో రిజర్వేషన్ విధానం వర్తిస్తే.. సుప్రీంకోర్టు మాత్రమే ఎందుకు మినహాయింపుగా ఉండాలి? మన విలువలు.. మన చర్యలకు అద్దం పట్టాలన్నారు. జూన్ 24న జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం, షెడ్యూల్డ్ కుల (ఎస్సీ) ఉద్యోగులకు సుప్రీంకోర్టులో 15 శాతం రిజర్వేషన్లు లభించనుండగా.. డ్యూల్డ్ తెగ (ఎస్టీ) వర్గానికి 7.5 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. రోస్టర్ లేదంటే రిజిస్టర్‌లో తప్పులు లేదా సరికాని వాటి గురించి ఉద్యోగులు ఎవరైనా అభ్యంతరాలు లేవనెత్తినట్లయితే వాటి గురించి రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్)కు తెలియజేయవచ్చని సర్క్యులర్ పేర్కొంది.

## పాశమైలారం ఘటన దురదృష్టకరం

(మొదటి తరువాయి)
అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సంస్థ ఫార్మా కంపెనీలకు రా మెటీరియల్ అందిస్తుందన్నారు. గతంలో సైతం ఒక పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 11 మంది చనిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని ప్రభుత్వానికి ఆయన సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు, లంచాల కోసం జరుగుతున్నాయా..? లేక నామ్ కే వాస్తే ప్రకారం జరుగుతున్నాయా..? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పొట్ట కూటి కోసం వచ్చి.. ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంతో 46 మంది చనిపోవటం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. సిగాచి సంస్థలకు ఈ ఘటనలో మృతి చెందిన వారి జాబితా వచ్చిన తర్వాత ఆ యా రాష్ట్రాల వారికి తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పరిశ్రమల ప్రాంతంలో కచ్చితంగా అంబులెన్స్ ఉండే విధానం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకరిస్తామని స్పష్టం చేశారు. శిథిలాల కింద మృతదేహాల కోసం పోలీస్ జాగిలాలను వినియోగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. చనిపోయిన కుటుంబ సభ్యులు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతానంటే వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఇది రాజకీయాలు చేసే సమయం కాదంటూ విలేకర్లు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాస్తా ఘాటుగా సమాధానమిచ్చారు.

## కేసీఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

(మొదటి తరువాయి)
వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

## రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాలు.

(మొదటి తరువాయి)



జూబ్లీహిల్స్, షేక్‌పేట, ఖాజాగూడ, మణికొండ, మేడ్చల్, సికింద్రాబాద్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, తదితర ప్రాంతాల్లో రహదారులపై భారీగా వరదనీరు నిలిచింది. లక్డీకాపూల్ ద్వారకా హెూటల్ కూడలిలో నిలిచిన నీటిని హైడ్రా సిబ్బంది మ్యాన్‌హెూళ్లలోకి మళ్లించారు. బలమైన ఈదురుగాలులవల్ల మణికొండ, అత్తాపూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

**2025 జూలై 2, బుధవారం - తెలుగు పంచాంగం**




మాసం- పక్షం
మాసం: ఆషాఢ మాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
సప్తమి: జూలై 1, ఉదయం 7:08 వరకు
అష్టమి: జూలై 2, ఉదయం 5:39 నుండి జూలై 3, ఉదయం 4:03 వరకు
నక్షత్రం
ఉత్తరఫాల్గుణి: జూలై 2, ఉదయం 5:51 వరకు
హస్త: జూలై 2, ఉదయం 5:51 నుండి జూలై 3, ఉదయం 5:21 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:10 - 4:58
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:47
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 12:17- 1:54
యమగండం: ఉదయం 7:27 - 9:04
దుర్ముహూర్తం: ఉదయం 11:03 - 11:55బీ మధ్యాహ్నం 2:46 - 3:38
వర్జ్యం: మధ్యాహ్నం 12:26 - 2:02

# చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి తరలించాలి



**నాగర్ కర్నూల్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయం పక్కనున్న చిరు వ్యాపారులను రోడ్డుకు అడ్డు అవుతున్నారనే పేరుతో ఖాళీ చేయకూడదని, ముందుగా వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపించాలని బిఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యుడు పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా టీ షాపులు, రొట్టెలు, పాన్ షాపులు, చిరుతిళ్ల దుకాణాలు నిర్వహిస్తూ జీవనోపాధి సాగిస్తున్న చిన్న వ్యాపారుల కట్టెలకుటీరాలను మున్సిపల్ సిబ్బంది తొలగించేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. ప్రతిరోజూ 70 రూపాయల వంతుగా టౌన్ బజార్ ఫీజు కడుతున్న వారిపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ కమిటీ నాయకులు రాంచందర్, నాగరాజు, బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, 20 మంది చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# జడ్పీ బాలుర పాఠశాలలో జామెట్రీ బాక్సుల పంపిణీ



**నాగర్ కర్నూల్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా న్యాయ సేవ సంస్థ, ఎస్‌బీఐ నాగర్ కర్నూల్ సంయుక్తంగా జడ్పీ హెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్సులు అందజేశారు. ముఖ్య అతిథి సెక్రటరీ నసీమా సుల్తానా మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెరుగైన వసతులున్నాయి. విద్యార్థులు కలలతో లక్ష్యాన్ని ఏర్పరచుకుని కృషి చేయాలి" అన్నారు. ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ సునీత మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి పౌరులు. తల్లిదండ్రుల ఆశల్ని నిలబెట్టే బాధ్యత మీపై ఉంది" అని ప్రోత్సహించారు. 230 మంది విద్యార్థులకు బాక్సులు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన నసీమా సుల్తానా, విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ రాకేష్ శర్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కాంతారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


# ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజేష్ రాజేష్ మృతి పట్ల సంతాపం



**ఆమనగల్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజేష్ రోడ్డుప్రమాదంలో మృతి చెందిన విషయం దురదృష్టకరం అని ఆమనగల్ మండల విద్యా వనరుల కేంద్రం ఉద్యోగులు భావిస్తూ ఆయనకు 2 నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తగిన న్యాయంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాజేష్ కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా సమ్మె కాలపు ఒప్పందాన్ని తక్షణమే అమలు చేసి, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అంతవరకు పే స్కేలు వర్తింపజేయాలన్న డిమాండ్ వినిపించింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల సమన్వయకర్తల సంఘం అధ్యక్షుడు సాయికుమార్, సీసీవో శైలజ, సీఆర్పీ షేక్ అహ్మద్, మెసెంజర్ జంగమ్మ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ హామీల అమలుపై స్పష్టత రాకపోతే మరింత తీవ్రమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.


# ఇచ్చిన మాట నిలబెట్టుకొని నెరవేర్చాలి

**- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**
**-కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీలో మాజీ మంత్రి**



**కందుకూర్,జులై 01 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 31 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ఎన్నికల సమయంలో ప్రజల చేతుల్లో తులం బంగారం చూపించిన కాంగ్రెస్ నాయకులు – ఇప్పుడు ఆ హామీ ఏమయ్యిందో చెప్పాలి. ఆనాటి ముఖ్యమంత్రి మేనమామ లాంఛనంగా లక్ష రూపాయల చెక్కులు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు లక్ష రూపాయి చెక్కుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి. నిబంధనల పేరుతో సామాన్య ప్రజల కలలు చెదగకూడదు," అని ఎమ్మెల్యే విమర్శించారు. "రూపాయి రూపాయి దాచుకుని ఆడపిల్ల పెళ్లి చేసే తల్లిదండ్రులు ప్రభుత్వానికి ఎదురుచూస్తుంటే, వారిని నిరాశపరచడం దుర్మార్గం. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే, మాట నిలబెట్టుకోవడమే అసలైన పాలన," అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సురసాని సురేందర్ రెడ్డి,గంగాపురం లక్ష్మినర్సింహ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,సీనియర్ నాయకుడు కాకి దశరథ ముదిరాజ్,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు లచ్య నాయక్,నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచులు రామకృష్ణ రెడ్డి,శ్రీనివాస్,గోపాల్ రెడ్డి,నరేందర్ గౌడ్,చంద్రశేఖర్,భూపాల్ రెడ్డి,జంగయ్య,మస్కు బాబు,సదానంద్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు ఇందిరా దేవేందర్,సురేష్, రాములు,మాజీ డైరెక్టర్లు ప్రకాష్ రెడ్డి,దేవీలాల్ నాయక్, పారిజాతం, యూత్ వింగ్ ,ఎస్సీ సెల్,సోషల్ మీడియా, మైనారిటీ, కార్మిక, స్పోర్ట్స్ విభాగం అధ్యక్షులు తాళ్ల కార్తీక్, సామయ్య, దీక్షిత్ రెడ్డి,మహ్మద్ ఆలీ,నవీన్ కుమార్, వెంకటేష్ పార్టీ నాయకులు సురసాని సుదర్శన్ రెడ్డి, శంకరి తిరుపతయ్య, తేజ నాయక్, అంజయ్య, వెంకటేష్ గౌడ్ ,నర్సింహా,రామకృష ,ఉదయ్, హనుమంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి,అశోక్, అరుణ్,గణేష్ గౌడ్, వినోద్ నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసిన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు .....



**హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ జలవిహార్ లో ఆదివారం మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం కు ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్దార్ పుటం పురుషోత్తం రావు మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్పు మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ కు బొకే ఇచ్చి శాలువాతో సర్దార్ పుటం పురుషోత్తం రావు ఘనంగా సత్కరించారూ. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గెలుపొందిన పుటం పురుషోత్తం రావు ను ఆది శ్రీనివాస్ అభినందించారు. మున్నూరు కాపుల స్థితిగతులు తదితర అంశాలపై ఆది శ్రీనివాస్ తో సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ చర్చించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలలో మున్నూరు కాపు సంఘం పటిష్టంగా ఉందని, అందరితో మమేకమై సంఘాన్నీ ముందుకు తీసుకెళ్లాలని, పార్టీలకతీతంగా సంఘం పనిచేయాలని సూచించారు. ఆది శ్రీనివాస్ ను కలిసిన వారిలో అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కాంగ్రెస్ నాయకుల కరీం నగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం పటేల్, కాంగ్రెస్ నాయకుల బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పటేల్, సీనియర్ పాత్రికేయులు ఉప్పు సత్యనారాయణ పటేల్ తదితరులు ఉన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- షీ టీం ఎస్సై లావణ్య**
**-రాఘవాపూర్‌లో అవగాహన సదస్సు**
**- మహిళల భద్రతపై సూచనలు**



**మంథని, జూలై 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, అందుకే యువత దూరంగా ఉండాలని షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య సూచించారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు మంగళవారం జడ్పీహెచ్ఎస్ స్కూల్, రాఘవాపూర్, బసంత్‌నగర్‌లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ, "మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. వేధింపులకు గురైన వారు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేయాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి" అని తెలిపారు. ఆన్లైన్ లోన్ యాప్స్, సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మోసాలకు గురైతే 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు మౌనిక, సురేష్, హెడ్ మాస్టర్ హనుమంతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**-- మంత్రి అడ్లూరి లక్ష్మణ్**
**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ వినతిపత్రం అందజేత**



**హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ దివ్యాంగుల ప్రతినిధులతో కలిసి సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, "దివ్యాంగుల పింఛన్లు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, స్వయం ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని కోరారు. దివ్యాంగుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. దివ్యాంగుల సంక్షేమానికి ఇప్పటికే రూ. 5 కోట్లు స్వయం ఉపాధి యూనిట్లకు, రూ. 3.55 కోట్లు స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసినట్లు మంత్రి ఇటీవల ప్రకటించిన విషయం గమనార్హం.

# వైద్యులు సమాజానికి భగవంతులే!


-లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం



**ఆమనగల్లు, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ప్రభుత్వం ఆసుపత్రి వైద్యులు, క్లబ్ వైద్య బృందాన్ని ఘనంగా సన్మానించింది. క్లబ్ అధ్యక్షుడు లయన్ కే. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "తల్లిదండ్రులు జన్మనిస్తే, పునర్జన్మనిచ్చేది వైద్యులే" అని పేర్కొన్నారు. మెగా హెల్త్ క్యాంపుల ద్వారా పేదలకు సేవలు అందించడాన్ని మాధవసేవగా అభివర్ణించారు. కరోనా సమయంలో ప్రాణాలకే ప్రమాదముగా ఉన్నా సేవలందించిన ప్రభుత్వ వైద్యులను కొనియాడారు. సన్మానితులలో డా. నాగరాజు, డా. మంజులాదేవి, డా. మైమున బేగం, డా. రచన సింగ్ తదితరులు ఉండగా, క్లబ్ వైద్య బృందానికి చెందిన డా. దామోదర్ రెడ్డి, డా. శివరాం, డా. అఖిల్, డా. హరికాంత్ రెడ్డి, డా. మురళీధర్ పోలా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంప శ్రీను, కోశాధికారి ఎస్. శ్రీనివాస్ రెడ్డి, పిఆర్ఓ పాషా, హెల్త్ సూపర్వైజర్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిలింనగర్ బస్తీ దవాఖాన లో ఘనంగా జాతీయ దినోత్సవం...

దాక్టర్లను సత్కరించిన కాటూరి రమేష్...



**ఫిల్మ్ నగర్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ లోని బస్తీ దవాఖాన లోని ప్రజలకి సేవలు అందిస్తున్న డాక్టర్ సుజేర యాస్మిన్ మరియు స్టాఫ్ నర్సు ప్రభావతి ని జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదు ప్రజల ప్రాణాలను కాపాడే ఉదాత్త భావోద్వేగం అవిశ్రాంత కృషి, త్యాగం, అంకితభావంతో ఆరోగ్య సంరక్షణ అందించే డాక్టర్ల సేవలు అమూల్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల రాజు, అబ్దుల్ గని, బోయ సాయిలు, కమతల బాలస్వామి , కావలి కృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకం పట్ల పట్టణ బీజేపీ హర్షం



**నాగర్‌కర్నూల్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచందర్ రావు నియామకాన్ని పురస్కరించుకుని, బీజేపీ నాగర్‌కర్నూల్ టౌన్ తరఫున ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, "రామచందర్ రావు విద్యార్థి ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు. బీజేపీ అధికార ప్రతినిధిగా, న్యాయవాదిగా, బార్ కౌన్సిల్ సభ్యుడిగా విశేష సేవలందించారు" అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ 14 సార్లు అరెస్ట్ అయిన ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేకేడి లక్ష్మణ్, టౌన్ ప్రధాన కార్యదర్శి కొండ కింది జగదీశ్వర్ రెడ్డి, రూరల్ ప్రధాన కార్యదర్శి గోపాల బాల మల్లయ్య, పరశురాములు, జాజాల కృష్ణ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు డి. శివ కుమార్ మృతి పట్ల మంత్రి పొన్నం సంతాపం

**హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సీనియర్ జర్నలిస్టు డి. శివ కుమార్ ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. "ఆయన అకాల మరణం అత్యంత విచారకరం. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని మంత్రి పేర్కొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా వైద్యులు, సీఏల దినోత్సవాల సంబరాలు


-ఉచిత దంత వైద్య శిబిరం ప్రత్యేక ఆకర్షణ



**కరీంనగర్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవం, చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, "వైద్య వృత్తి మానవజాతికి వరం. సేవా దృక్పథంతో పనిచేస్తున్న వైద్యులు సమాజానికి ఆదర్శం" అని పేర్కొన్నారు. డాక్టర్ బీసీ రాయ్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జరుపుతున్న డాక్టర్స్ డే, వైద్యుల సేవలకు గౌరవ సూచకమని తెలిపారు. పౌష్టికాహారంపై అవగాహన పెంచుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి వైద్యులు కృషి చేస్తున్నారని కొనియాడారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల కోసం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. చిన్నారులు వైద్య వృత్తిలోని విభాగాల విశిష్టతను నృత్య రూపంలో ప్రదర్శించగా, అది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వైద్యులకు పూల మొక్కలు, శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లపై నీటి నిల్వలు.. ప్రమాదాలకు ద్వారాలు

-రేకుర్తి విజయపురి కాలనీలో బీజేపీ నేత దుర్గ మారుతి ఆవేదన



**కరీంనగర్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేకుర్తి విజయపురి కాలనీలో సీసీ రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని బీజేపీ నేత దుర్గ మారుతి ఆవేదన వ్యక్తం చేశారు. మహంకాళి దుర్గయ్య ఇంటి ముందు రోడ్డుపై నీరు నిలిచిన కారణంగా హస్తపురం తిరుపతి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంతో జారిపడి తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ప్రజాధనాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, కానీ వారు తమ ఇంటి చుట్టూ అభివృద్ధి పరిమితం చేసుకొని ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎస్సీ కాలనీలను నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. ప్రజల కోసం పోరాడే నాయకులను గుర్తించి, మోసం చేసే వారిని తిరస్కరించాలని దుర్గ మారుతి పిలుపునిచ్చారు.

# రామచందర్ రావుకు కరీంనగర్ ప్రజల తరఫున శుభాకాంక్షలు

-బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికపై వై. సునీల్ రావు హర్షం

**కరీంనగర్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచందర్ రావు ఎన్నికైన సందర్భంగా కరీంనగర్ నగర ప్రజల తరఫున మాజీ మేయర్, బీజేపీ నాయకుడు వై. సునీల్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత నాలుగు దశాబ్దాలుగా పార్టీకి అంకితంగా సేవలందించిన రామచందర్ రావు గారు సీనియర్ నాయకుడిగా, మాజీ ఎమ్మెల్సీగా ప్రజల మన్ననలు పొందారు. కమిట్మెంట్, విజన్ కలిగిన నాయకుడిగా ఆయన నాయకత్వంలో బీజేపీ అఖండ విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# పేద రైతులకు పాసుబుక్కులు ఇవ్వాలి

-దామరచర్ల తహసీల్దార్‌కు సిపిఐ వినతిపత్రం



**దామరచర్ల, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సాగు చేసుకుంటున్న ప్రతి పేద రైతుకు భూభారతి చట్టం ద్వారా పాసుబుక్కులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని, "రైతుల భూములకు హక్కు పత్రాలు ఇవ్వడం ద్వారా భూస్వామ్య భద్రత కల్పించాలి" అని పేర్కొన్నారు. భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి, రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య, పోలేపల్లి సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి

-మిర్యాలగూడలో ఘనంగా వైద్యుల దినోత్సవం






**మిర్యాలగూడ, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన సీనియర్ వైద్యులను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. వైద్యులు కనపడే దేవుళ్లుగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి" అని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో వైద్యులు చేసిన త్యాగాలను కొనియాడారు. ఏరియా ఆసుపత్రిని 200 పడకల సామర్థ్యంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పీజీ మెడికల్ కళాశాల, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అనుమతులు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. వైద్యులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మిర్యాలగూడ చరిత్రలో మొట్టమొదటిసారి డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించి సీనియర్ వైద్యులను సత్కరించినందుకు వైద్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన సర్దార్ పుటం పురుషోత్తం రావు ...

-పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్"పై ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనను వ్యతిరేకించిన రవిచంద్ర..



**హైదరాబాద్,జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గోదావరి జలాలను అక్రమంగా తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను వమ్ము చేయడంలో తన వంతు పాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్ధార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి తదితర ప్రముఖులు అభినందించారు. ప్రతిపాదిత "పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్"పై తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనను ఎంపీ రవిచంద్ర తీవ్రంగా వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పక్షాన బలమైన వాదన వినిపించిన విషయం తెలిసిందే.ఈ ప్రాజెక్ట్ కు అనుమతులు ఇవ్వలేమంటూ కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎక్స్ పర్ట్ అప్రయిజల్ కమిటీ (ఈఏసీ) సోమవారం తేల్చిచెప్పడం పట్ల పురుషోత్తమ రావు, రాంమూర్తిలు హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా వారు మున్నూరుకాపు ప్రముఖులు అరుణా పటేల్, సురేందర్ పటేల్ తదితరులతో పాటు ఎంపీ వద్దిరాజును మంగళవారం ఉదయం కలిసి మొక్క అందజేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# నూతన సారధి రామచందర్ రావును కలిసిన బీజేపీ నేతలు



**హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన ఎన్. రామచందర్ రావును హైదరాబాద్ లో కలిసిన బీజేపీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కలవల సురేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# వృద్ధుల డే కేర్ సెంటర్‌లో డాక్టర్స్ డే వేడుకలు

-ప్రముఖ వైద్యులకు ఘన సన్మానం



కరీంనగర్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నగరంలోని వయో వృద్ధుల డే కేర్ సెంటర్‌లో డాక్టర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ వైద్య సేవలతో పాటు సామాజిక సేవలందిస్తున్న దాదాపు 20 మంది వైద్యులను ఈ సందర్భంగా సత్కరించారు. ప్రముఖ పిల్లల న్యోనాటాలజీ వైద్యులు డా. కాసం శివకుమార్, డా. కాసం నీలిమ దంపతుల సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. కాసం సాన్వి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించడమే కాక, మే 2025లో బద్రీనాథ్ మహా పుష్కర యాత్రలో 10 రోజుల పాటు మైనస్ డిగ్రీల వాతావరణంలో ఉచిత వైద్య సేవలు అందించారు. డా. శివకుమార్ ఇప్పటివరకు 10 సార్లు రక్తదానం చేయగా, కోవిడ్ సమయంలో ముగ్గురికి ప్లాస్మా, మరి ముగ్గురికి ప్లేట్లెట్స్ అందించారు. 2012లో వాసవి సేవా కేంద్రం ద్వారా తమిళనాడు గవర్నర్ రోశయ్య చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డే కేర్ సెంటర్ గౌరవ అధ్యక్షుడు ఉచిడి మోహనరెడ్డి (మాజీ ఎమ్మెల్యే), ప్రధాన కార్యదర్శి పి. కేశవ్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోసం అంజయ్య, ఉప్పుల రామేశం, కోశాధికారి చింతల సత్యనారాయణ, రిటైర్డ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డా. లక్ష్మినారాయణ, డా. జగన్ మోహనరావు, డా. విజయమోహనరెడ్డి, డా. మాధవి, డా. రమణారెడ్డి దంపతులు, డా. సూర్యనారాయణ, తులసి తదితర వైద్యులను ఘనంగా సన్మానించారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డా. ఉప్పు రవీందర్ పటేల్

-సామాజిక సేవలకు గుర్తింపుగా అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం



హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డా. ఉప్పు రవీందర్ పటేల్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆయన, సామాజిక సేవలలో విశేషంగా కృషి చేసినందుకు ఈ గౌరవం లభించింది. హైదరాబాద్ టూరిజం ప్లాజాలో రాజ్యసభ సభ్యుడు, అపెక్స్ కౌన్సిల్ గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. రవీందర్ పటేల్ మాట్లాడుతూ, "ఈ బాధ్యత నాకు మరింత జవాబుదారీతనాన్ని కలిగించింది. రాష్ట్రంలోని 40 లక్షల మున్నూరు కాపు బాంధవులకు సేవకుడిగా నిలుస్తాను" అని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన అపెక్స్ కమిటీ సభ్యులకు, నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఆయన శ్రీ మల్లికార్జున స్వామి అఖిలభారత మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ చైర్మన్‌గా కూడా సేవలందిస్తున్నారు.

# వీడియో జర్నలిస్టు రాం ప్రసాద్ మృతికి ఎమ్మెల్యే నాయిని సంతాపం

-తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిది



హనుమకొండ, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రముఖ వీడియో జర్నలిస్టు హరిని శ్రీ రాం ప్రసాద్ ఆకస్మిక మృతిపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. "తెలంగాణ ఉద్యమంలో విజువల్ మీడియా ద్వారా రామ్ ప్రసాద్ అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన కృషి, నిబద్ధత మీడియా రంగానికి ఆదర్శంగా నిలుస్తుంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామ్ ప్రసాద్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారు ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక ఒత్తిడిలో ప్రభుత్వం తరఫున సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే నాయిని భరోసా ఇచ్చారు.

# రామచంద్ర రావుకు గంగాడి కృష్ణారెడ్డి శుభాకాంక్షలు



హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన ఎన్. రామచంద్ర రావును కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగాడి మాట్లాడుతూ, "రామచంద్ర రావు సిద్ధాంతమే శ్వాసగా, బీజేపీయే ఊపిరిగా రాజకీయ ప్రస్థానం సాగించారు. విద్యార్థి దశనుండే సమస్యలపై రాజీలేని పోరాటం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీ జెండా ఎగరవేసిన నాయకుడిగా, నక్సలైట్ల బెదిరింపులు, పోలీసుల లాఠీచార్జీలను ఎదుర్కొంటూ ధైర్యంగా ముందుకు సాగిన నేతగా ఆయన చరిత్ర నిలిచిపోతుంది" అని ప్రశంసించారు. న్యాయవాదిగా, ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, రాజకీయవేత్తగా పేద, బడుగు వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన రామచంద్ర రావు నేడు రాష్ట్ర అధ్యక్ష పదవిని చేపట్టడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ని ఘనంగా సత్కరించిన శ్రీరాములు అందెల






మన్నెగూడ,జులై 01 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
తెలంగాణ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణం 2025లో భాగంగా రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లోని వేదా కన్వెన్షన్ హాల్లో తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షుడి ప్రకటన మహోత్సవంలో కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల పరిశీలకురాలు శోభా కరంద్లాజే, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , బండి సంజయ్, జాతీయ ఓబీసీ మోర్చా నాయకులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ , డీకే అరుణమ్మ , తెలంగాణ సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి, తెలంగాణ బిజెపి ఇన్చార్జి అభయ్ పటేల్ జి, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మరియు రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అభిమానుల అభిమానులు అందరి సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావుని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుని ఘనంగా సత్కరించారు.

# పుస్తకాల విక్రయంపై బీసీ విద్యార్థి సంఘం ఆగ్రహం

-ఎస్ఆర్‌డీజీ స్కూల్‌లో గదిని సీజ్ చేసిన ఎంఈఓ





మిర్యాలగూడ, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న ఎస్ఆర్‌డీజీ స్కూల్ యాజమాన్యంపై బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. ఆయన ఆధ్వర్యంలో స్కూల్‌ను సందర్శించిన ఎంఈఓ అధికారిని పిలిపించి, పుస్తకాల గదిని తక్షణమే సీల్ చేయించారు ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా ఫీజులు, పుస్తకాలు వసూలు చేస్తున్న పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కృష్ణరాజు, రమేష్, నరేందర్, సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులపై ఆర్థిక భారం మోపే ప్రైవేట్ పాఠశాలల దందాను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.




## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.


చెత్త ఎలా రోగంగా మారుతుంది:
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి. చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# రామచందర్ రావు నాయకత్వంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలి

తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడికి ఆకుల శ్రీ వాణి శుభాకాంక్షలు



సరూర్ నగర్,జులై 01 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన న్యాయవాది ఎన్.రాంచందర్ రావుకి హృదయపూర్వక అభినందనలు!భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అంకితమై, నిస్వార్థంగా, అవిశ్రాంతంగా పనిచేస్తూ ప్రజల మద్దతు సాధించిన ఎన్.రాంచందర్ రావు కి ఈ పదవి దక్కడం అత్యంత గర్వకారణం.ఈ సందర్భంగా పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల వాణి ని ప్రత్యేకంగా అభినందించాలి.ఆమె కృషి, క్రమశిక్షణ, ప్రజలతో నిత్యం ఉండి సమస్యల పరిష్కారానికి అంకితమైన విధానం – బీజేపీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.ఈ నాయకత్వంలో రాబోయే 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ఆకుల శ్రీ వాణి కార్పొరేటర్ తెలియజేశారు.

# సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి,జులై 01( నీలగిరి ఎక్స్‌ప్రెస్):
జులై 4వ తేదీన హైదరాబాద్ "లాల్ బహదూర్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు" నిర్వహించే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి మంగళవారం పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభలో ...ఏఐసీసీ అధ్యక్షులు.మల్లికార్జున్ ఖర్గే,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి.వేణుగోపాల్ ,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,సీఎం.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి.భట్టి విక్రమార్క,మంత్రి వర్గం.. ఏఐసీసీ నాయకులు,టీపీసీసీ సీనియర్ నాయకులు పాల్గొంటారు.కావున ఇట్టి కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులతో పాటు,పార్టీ పదవుల ఆశించి ఇటీవల నూతనంగా దరఖాస్తు చేసుకున్న జిల్లా అధ్యక్షులు,మండలాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు సైతం హాజరవ్వాలని కోరారు.

## డాక్టర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లిని సన్మానించిన ములుగు డీఎస్పీ



**మానకొండూరు, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డాక్టర్స్ డే సందర్భంగా ములుగు జిల్లా డీసీఆర్బీ డీఎస్పీ ఏదుర్ల కిషోర్ కుమార్ మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను శాలువాతో సత్కరించారు. మంగళవారం సాయంత్రం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. వైద్య వృత్తిలో ఉన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సేవలను గుర్తించి ఆయనకు ఈ గౌరవం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, మామిడి అనిల్ కుమార్, రామిడి తిరుమల్ రెడ్డి, సముద్రాల లక్ష్మణ్, ఎ. రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జెల్ పల్లి మున్సిపల్ కార్మికులకు ఘనంగా సన్మానం

-పదవి విరమణ కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ సూపర్వైజర్ బి కుమార్ మరియు శానిటైజర్ ఆఫీసర్ శీను కార్మికులను సన్మానించారు



**జెల్ పల్లి జులై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో... మున్సిపల్ కార్మికులుగా గత 20 ఏళ్లుగా సేవలందించిన జల్ పల్లి గ్రామానికి చెందిన యంజాల పోచమ్మ.జామ నరసమ్మ. వై అమృత. మంద పెంటయ్య.. వీళ్ళందరికీ వయసు 60 ఏళ్ళు పూర్తి కావడంతో జల్ పల్లి గ్రామం మరాఠా భవన్ లో మున్సిపల్ సూపర్వైజర్ బి కుమార్ శానిటైజర్ ఆఫీసర్ శ్రీను ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు.వై జయమ్మ.ఏ అరుణమ్మ,జామా భూదేవి,వై అండాలు,ఎం పద్మ,వై లలిత, సంధ్య వై సమంత, జి యాదమ్మ, వై హేమలత, బి సురేష్, జామ బాలకృష్ణ, గణేష్, వై కుమార్, రవి వై శివకుమార్,మరియు వార్డు ఆఫీసర్ పాల్గొన్నారు

## టీంగిరికారి ఇబ్రహీం మరణం పార్టీకి తీరని లోటు మాజీ మంత్రి



**మహేశ్వరం,జులై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్ర బీఆర్ఎస్ పార్టీ నాయకుడు టీంగిరికారి.నరేందర్ తండ్రి టీంగిరికారి ఇబ్రహీం మరణ వార్త స్థానిక నాయకులతో తెలుసుకున్న సబితమ్మ మహేశ్వరం గ్రామం చేరుకుని ఇబ్రహీం చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ముదిరాజ్, స్వర్ణగంటి ఆనందం, మునగపాటి నవీన్, కర్నాటి మనోహర్, నిమ్మగూడెం సుధీర్, కాడమోని ప్రభాకర్, బాలయ్య,మిద్దింటి యాదగిరి, ఆకుల వీరిబాబు, సున్నం కృష్ణ, మహేష్ తదితరులు ఉన్నారు..

## వెంకయ్య నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తల్లోజు ఆచారి



**హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు 77వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనను స్వగృహంలో శాలువాతో సత్కరించిన బీజేపీ నేత తల్లోజు ఆచారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ, "వెంకయ్య నాయుడు వాక్చాతుర్యంతో పాటు ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావంతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి, గ్రామీణాభివృద్ధికి ఆయన చేసిన కృషి ఈ తరం కాదు, భవిష్యత్ తరాలకు సైతం స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.

## జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి నేతృత్వంలో సీసీఎల్ఏను కలిసిన నాయకులు

-చార్మినార్ జోన్‌లోనూ పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్...
-అతి త్వరలోనే ప్రారంభం కానున్న పదోన్నతుల ప్రక్రియలి



**హైద్రాబాద్, జులై 1(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చార్మినార్ జోన్‌లోనూ సీనియర్ అసిస్టెంట్ నుండి నాయబ్ తహసీల్దార్ వరకు పదోన్నతుల ప్రక్రియ అతి త్వరలోనే ప్రారంభం కానుందని రెవెన్యూ జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి తెలిపారు. కోర్టు కేసు కారణంగా కేవలం చార్మినార్ జోన్‌లోనే పదోన్నతుల ప్రక్రియ ఆగిపోయిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జోన్లల్లో సీనియర్ అసిస్టెంట్ నుండి డిప్యూటీ తహశీల్దార్ వరకు పదోన్నతులను రెవెన్యూ జేఏసీగా ఇప్పటికే ఇప్పించడం జరిగిందన్నారు. మంగళవారం రెవెన్యూ జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో సీసీఎల్ఏ లోకేష్‌కుమార్‌ను డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, తదితరులు కలిసి పదోన్నతుల గురించి వివరించారు. అర్హులకు వెంటనే పదోన్నతులను ఇవ్వాలని కోరారు. చార్మినార్ జోన్‌లో కోర్టు కేసు కారణంగానే పదోన్నతుల ప్రక్రియ నిలిచిందన్నారు. కోర్టు కేసు పరిష్కారం కావడంతో ఆగిపోయిన సీనియర్ అసిస్టెంట్ నుండి నాయబ్ తహసీల్దార్ పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియను చేపట్టి, వేగవంతం చేయాలని కోరారు. దీనిపై సీసీఎల్ఏ లోకేష్‌కుమార్ సానుకూలంగా స్పందించారు. అతి త్వరలోనే పదోన్నతుల ప్రక్రియను చేపట్టి అర్హులందికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## వాసవి ఇంటర్నేషనల్ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్, సీఏలకు సన్మానం




**కరీంనగర్, జూలై 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వాసవి ఇంటర్నేషనల్ కపుల్స్ క్లబ్, కరీంనగర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే మరియు చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డా. గంప సందీప్, డా. నిఖిల్ గోలి, చార్టెడ్ అకౌంటెంట్స్ నంబూరి విజయ్, పెందోట సాయి తేజ, గంప సుమంత్‌లకు శాలువాలతో సత్కరించి ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, కార్యదర్శి సుద్దాల వెంకటేష్, జెడ్‌సి బొడ్ల శ్రవణ్, ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం హనుమాన్‌నగర్ అధ్యక్షుడు గర్రెపల్లి శ్రీకాంత్, బొడ్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖకు మంత్రి అవసరం

-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముక్తాల శంతన్
-అచ్చంపేటలో విలేకరుల సమావేశంలో ప్రభుత్వంపై ఆగ్రహం



**అచ్చంపేట, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రంలో విద్యాశాఖకు ఇప్పటికీ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముక్తాల శంతన్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అచ్చంపేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రి లేకపోవడం ఆశ్చర్యకరం. విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేయాల్సిన శాఖను ఇలా నిర్లక్ష్యం చేయడం బాధాకరం" అని శంతన్ విమర్శించారు. విద్యార్థులను దేశ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏబీవీపీ నాయకులు విగ్నేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్-11పై కలెక్టర్ బాదావత్ సంతోష్ దృష్టి

-నాగర్‌కర్నూల్ జిల్లాను బాల కార్మికుల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



**నాగర్‌కర్నూల్, జూలై 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జూలై నెలలో చేపట్టనున్న ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "బాలల భవిష్యత్ కోసం ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలి. జూలై 1 నుంచి 31 వరకు ముస్కాన్‌ను సమన్వయంతో అమలు చేయాలి. బాల కార్మికులను గుర్తించి 1098కు సమాచారం ఇవ్వాలన్న అవగాహన ప్రజల్లో పెంచాలి" అని సూచించారు. చట్ట విరుద్ధంగా బాలలను పనిలో పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు, వృత్తి శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు పునరావాస కేంద్రాల్లో వైద్య సేవలు అందించాలన్నారు. గత ఏడాది ముస్కాన్, స్మైల్ కార్యక్రమాల్లో 54 మంది బాల కార్మికులను రక్షించిన విషయాన్ని అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, లేబర్ అధికారి, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే శంకర్ కృషికి మంత్రి జూపల్లి ప్రశంస

-జూనియర్ కళాశాల నిర్మాణాన్ని సందర్శించిన మంత్రి
-"సెల్యూట్ టు వీర్లపల్లి శంకర్"



**షాద్‌నగర్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దాతల సహకారంతో నిర్మాణం జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రశంసించారు. "ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టిన వీర్లపల్లి శంకర్ కి సెల్యూట్. ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్న శాసనసభ్యులు నేటి సమాజానికి అవసరం" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కళాశాల నిర్మాణానికి వ్యాపారవేత్తలు, రవి ఫ్రూట్స్ సంస్థ రూ.11 లక్షల విరాళం అందజేసినట్లు సమాచారం. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే శంకర్ ఇప్పటికే వెల్లడించారు. షాద్‌నగర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, విద్యా రంగ బలోపేతానికి దాతల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్న విషయం గమనార్హం.

## తలకొండపల్లి ఎమ్మార్వో అవినీతి బహిర్గతం

ఏసీబీకి పట్టుబడ్డ నాగార్జున






**తలకొండపల్లి, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి తహసీల్దార్ నాగార్జున 10 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీకి పట్టుబడ్డారు. అంతారం గ్రామానికి చెందిన రైతు నుంచి రూ.1.5 లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం. వీఆర్ఏ యాదగిరి ద్వారా డబ్బులు తీసుకుంటుండగా ఇద్దరినీ ఏసీబీ అదుపులోకి తీసుకుంది. పేద రైతులకు ఒక్కో పనికి ఒక్కో ధర విధిస్తూ వేధింపులకు పాల్పడుతున్న ఎమ్మార్వోపై గతంలోనూ ఆరోపణలు వచ్చాయని స్థానికులు తెలిపారు. చివరకు ఏసీబీ చర్యతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# పట్టణంలో జరిగిన అభివృద్ధి కొనసాగాలంటే బి.ఆర్.ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వండి

### -5,20వార్డుల పర్యటనలో అధ్యక్షులు రమేష్ గౌడ్





**వనపర్తి,జూలై 1( నీలగిరి ఎక్స్ ప్రెస్)::** నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం శ్రేణులను సమాయత్తం చేస్తూ 5,20వార్డులలో ప్రజలను కలసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పార్టీకి మద్దతు ఇస్తే వారికి అండగా ఉంటామని అండగా ఉంటామని ఆయన వార్డు ప్రజలను కోరారు. పట్టణంలో జరిగిన రోడ్ల విస్తరణతో,చెరువుల పునరుద్ధరణ,పార్కుల సుందరీకరణ,విద్యా వైద్యం కోసం ఏర్పాటు చేసిన సంస్థలతో అభివృద్ధితో పాటు సుందరంగా తయారు అయ్యిందని ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి మున్సిపల్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసినామా అని ప్రజలు తీవ్ర నిరాశ,నిస్పృహలతో ఉన్నారని అన్నారు.ఇచ్చిన హామీలు ఆసరా పింఛన్లు,మహిళలకు 2500,గ్యాస్ సబ్సిడీ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లేవని అన్నారు. ప్రజలు మరోసారి కె.సి.ఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు.నిన్నటి నుండి తిరిగిన వార్డులలో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయదుందుభి మోగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శిగంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం. తిరుమల్,రమేష్ నాయక్,స్టార్.రహీమ్,గులాం ఖాదర్ ఖాన్, సూర్యవంశం.గిరి,జోహెబ్ హుస్సేన్,ఇమ్రాన్,వార్డ్ అధ్యక్షులు రవికుమార్, చంద్రయ్య,సయ్యద్.జహంగీర్. ఎర్ర.శ్రీనివాసులు,సునీల్ వాల్మీకి,బొడ్డుపల్లి. సతీష్, నందిమల్ల.రమేష్,ప్యాత.తిరుపతయ్య,ప్రేమ్ కుమార్, ఎ.కె. పాషా, బెంగాలీ. రఘు, మునికుమార్, గోకం.శివ,రామస్వామి,రామ్ చంద్రయ్య,మహిళా అధ్యక్షురాలునాగమ్మ,నల్లవత్తుల. వెంకట్ ఉందేకోటి.కృష్ణ ,తోట.శ్రీను,జావేద్, జానకిరామ్, ఆంజనేయులు,బోయ.లక్ష్మీ,షాహిన్,షాహిద్, దేవమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ కర్మాగారాన్ని ఖండించిన కరీంనగర్ స్వర్ణకార సంఘం



**కరీంనగర్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ సంస్థ రూ.700 కోట్లతో ఏర్పాటు చేస్తున్న కర్మాగారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడాన్ని కరీంనగర్ జిల్లా స్వర్ణకార సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘం అధ్యక్షుడు కడార్ల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి కట్ట జగన్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, “కులవృత్తులు సంక్షోభంలో ఉన్న వేళ కార్పొరేట్ సంస్థలకు మద్దతు ఇవ్వడం వల్ల స్వర్ణకారుల జీవనాధారం ప్రమాదంలో పడుతోంది” అని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ

### -బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించిన ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి






**వర్ధన్నపేట , జులై 01(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ అని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వి ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కొండూరు క్రాస్ వద్ద గల ఆల్ఫోర్స్ హై స్కూల్ ( సి బి ఎస్ సి ) పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం స్వయంగా బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు.పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడుతాయని తెలిపారు. పంచభూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం వెనుక దాగి ఉన్న శాస్త్రీయ విషయాల గురించి విద్యార్థులకు వివరించారు.ఆషాడమాసంలో జరుపుకునేటువంటి ఈ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు దేదీప్యమానంగా వేడుకగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల మధ్య చాలా ఘనంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ పండుగ తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చే పండుగ అని ఈ పండుగ ద్వారా కుటుంబాలలో సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు వెల్లి విరిస్తాయని అభిప్రాయపడ్డారు.మన రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో నెల రోజుల పాటు వేడుకగా జరిగే ఈ సంబరాలు ఆకాశమే హద్దుగా అన్నట్టుగా జరుపుకుంటారని తెలిపారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం ఈ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా ఆ అమ్మవారి యొక్క ఆశీస్సులు విద్యాసంస్థల మీదనే కాకుండా విద్యార్థుల మీద వారి పరివారాల మీద ఎల్లప్పుడూ పుష్కలంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుండడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి పలు అమ్మవారి నృత్యాలు పోతురాజు వేషాలు చాలా ఆకర్షణంగా నిలిచాయి

ముఖ్యంగా విద్యార్థులు ప్రదేశించినటువంటి గ్రామదేవతల వైభవం నృత్య ప్రదర్శన ఆలోచింపజేసింది.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు వివిధ ఆకర్షణీయమైన సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి ప్రాంగణానికి వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రానికి శాంతి, సుభిక్షం కలగాలి

### బల్కంపేట కళ్యాణం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** బల్కంపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, “విపత్తుల సమయంలో ఎల్లమ్మ తల్లి నగరానికి రక్షణగా నిలిచింది. ఈరోజు కళ్యాణం అంగరంగ వైభవంగా జరగడం రాష్ట్రానికి శుభసూచకం” అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివస్తారని, ఈసారి కూడా భక్తుల సమక్షంలో కళ్యాణం ఘనంగా జరిగిందని తెలిపారు. ప్రభుత్వ తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించామని చెప్పారు. ఇటీవల చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలు, విమాన ప్రమాదాలు వంటి సంఘటనల నేపథ్యంలో, “రాష్ట్రానికి శాంతి, ప్రజలకు ఆరోగ్యం, పంటలకు సుభిక్షం కలగాలని అమ్మవారిని ప్రార్థించాం” అని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలపై ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు .

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

### -మునగనూరులో పనులు ప్రారంభించిన మంత్రి పొన్నం



**తుర్కయంజాల్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కోసం నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, రోడ్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “ఆర్టీసీ ప్రజా రవాణా వ్యవస్థకు లైఫ్‌లైన్. రిటైర్డ్ ఉద్యోగుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం మా కృతజ్ఞతకు ప్రతీక” అని పేర్కొన్నారు. నిర్మాణానికి మున్సిపాలిటీ రూ.5 లక్షలు కేటాయించగా, కలెక్టర్ ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి జోన్ కమిషనర్‌తో చర్చిస్తామని, రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై మంత్రి వివరించారు. “48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. రైతులకు రూ.9 వేల కోట్లు రైతు భరోసా అందించాం. 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. కొత్త బస్సులు, నియామకాలు, డిపోలు ఏర్పాటు చేస్తున్నాం” అని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల భద్రత, సంస్థ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# వైద్యులకు వాసవి వనితా వాగ్దేవి క్లబ్ ఘన సన్మానం




**కరీంనగర్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** డాక్టర్స్ డే సందర్భంగా వైద్యుల సేవలను గుర్తించి వాసవి వనితా వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ భగత్‌నగర్‌లోని కిడ్స్ పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హృద్రోగ నిపుణులు డా. పబ్బ కైలాష్, డా. పబ్బ అనీష్, ఎముకల నిపుణుడు డా. చాకిలం వేణుగోపాల్, ప్రభుత్వ వైద్యాధికారి డా. లావణ్య, వైకిరణ నిపుణురాలు డా. రావికంటి చైతన్య, మూలవాత నిపుణుడు డా. గంప సందీప్, స్త్రీ రోగ నిపుణురాలు డా. గంప సౌమ్యలను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ప్రధాన అతిథిగా హాజరైన ప్రాంతీయ అధ్యక్షురాలు శ్రీమతి పాత రాధా కిషన్, వైద్య వృత్తి పవిత్రతను కొనియాడారు. క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి రాచకొండ రూపశ్రీ మాట్లాడుతూ, “దేవుడు ప్రాణం ఇస్తే, వాటిని కాపాడే శక్తి వైద్యులది. వైద్యులు అంటే దేవుడి రూపమే” అని పేర్కొన్నారు. సామాజిక సేవలో విశేషంగా సేవలందించిన మెతుకుల సంతోష్ రెడ్డి, పోస్ట్మాన్ సంతోష్ కుమార్‌లను కూడా ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమాన్ని క్లబ్ ఉపాధ్యక్షురాలు కోలేటి విశాల, కార్యదర్శి ఒజ్జల రాజమణి, ఖజానాదారు గంప హరిణి తదితరులు విజయవంతంగా నిర్వహించారు.

# విద్యుత్ ఘాతంతో గిరిజన రైతు మృతి

### -పంట పొలంలో విషాదం
### - కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి



**అక్కన్నపేట, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పంతులు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బ తండాకు చెందిన గిరిజన రైతు బానోతు కిష్టు మంగళవారం సాయంత్రం విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. తన వ్యవసాయ పొలంలో మోటార్ బావి వద్ద మోటారు పెట్టే క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగలడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోయిన భార్య కన్నీరుమున్నీరవుతోంది. శివకుమార్ మృతితో కుటుంబం ఆర్థికంగా కుదేలైందని, ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్



హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, విద్యా రంగంలో సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తనకు కేటాయించిన శాఖలపై సమీక్షలు కొనసాగుతున్నాయని, అన్ని అంశాలపై అధికారుల నుంచి పూర్తి సమాచారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రెసిడెన్షియల్ హాస్టళ్ల బకాయిలను పూర్తిగా క్లియర్ చేశామని, విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు, షూస్ కోసం త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. గత పాలకుల మాదిరిగా కాకుండా, తాము బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచి వాటిని చెల్లించామని, హాస్టల్ భవనాలకు ప్రతి నెల అద్దె చెల్లించేలా ఆర్థిక మంత్రిని కోరినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 2-3 సంవత్సరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేటాయించేలా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. గురుకులాల్లో ఆత్మహత్యలు వంటి ఘటనల నివారణకు సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# ఆమనగల్లులో ఓపెన్ జిమ్‌ల ప్రారంభం

-ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా చర్యలు
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆమనగల్లు మున్సిపాలిటీలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసినట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ధరణి, కె.వి.ఆర్. వెంచర్లలో రూ.26 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన జిమ్‌లను రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు బాలాసింగ్, కమిషనర్ శంకర్ నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "శారీరక, మానసిక ఒత్తిడులను దూరం చేయాలంటే వ్యాయామం తప్పనిసరి. అందుకే ప్రజలు తమ దినచర్యలో జిమ్ వినియోగాన్ని భాగం చేసుకోవాలి" అని సూచించారు. చిన్నారులు, వయోవృద్ధుల కోసం ప్రత్యేక పార్కులు కూడా త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని హామీ ఇచ్చారు. అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓపెన్ జిమ్‌ల ప్రారంభంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గీత, డైరెక్టర్ రవి, ఏఈ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వైద్యులకు వాసవి శాతవాహన క్లబ్ ఘన సన్మానం

డాక్టర్స్ డే, సీఏ డే సందర్భంగా స్ఫూర్తిదాయక కార్యక్రమం



కరీంనగర్, జూలై 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

డాక్టర్స్ డే, పోస్ట్మాన్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా వాసవి శాతవాహన క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఏ ముక్కా హరీష్, వాసుదేవ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డా. ఎలగందుల శ్రీనివాస్, పోస్టాఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న మనోహర్‌ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల మునీందర్ అధ్యక్షత వహించగా, జోనల్ చైర్‌పర్సన్ పోకల లక్ష్మీనారాయణ, క్లబ్ ఆర్థిక కార్యదర్శి తోడుకునూరు విశ్వనాథం, కార్యదర్శి బండ సాగర్ తదితర సభ్యులు పాల్గొన్నారు. వాసవి శాతవాహన క్లబ్ తరఫున నిర్వహించిన ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా సాగింది.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం...

-10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది...
-18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా...
-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు...



పెద్దపెల్లి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామంలో, శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిర ఇండ్లకు ముగ్గులు పోశారు అలాగే 33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అలాగే, నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్య పల్లి, శివారు గ్రామం గాంధీనగర్, బొంతకుంటపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ ను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు...

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...**

రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ బషీర్, ఎంపీడీఓ దివ్య దర్శన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ప్రభుత్వ అధికారులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మరియు ,దానాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, జానీ, తిరుమల్ రావు,పన్నాల రాములు,వేగోళం అబ్బాయి గౌడ్, సందీప్ రావు వెంకటరమణ రావు, భూచ్చి రెడ్డి, కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పసి పిల్లలతో వ్యాపారం..రంగంలోకి స్పెషల్ ఫోర్స్





(మొదటి పేజి తరువాయి)

పడుతున్నారు కదా ! అంటూ సానుభూతి ఒలకబోస్తారు. అవతలివారు పూర్తిగా తమ ఉచ్చులో చిక్కుకున్నారని నిర్ధారించుకున్న తరువాత మీ పిల్లలను మాతో పంపించండి పనుల్లో పెట్టిస్తామని చెబుతారు. వేన్నీళ్లకు చన్నీళ్లలా వారి సంపాదన మీకు ఉపయోగపడుతుందంటారు. అడ్వాన్సుగా కొంత డబ్బు తల్లిదండ్రుల చేతుల్లో పెడతారు. ఇలా యేటా వందల సంఖ్యలో బాలబాలికలను రాష్ట్రాలు దాటిస్తున్నారు. బాలురను వెట్టి కార్మికులుగా మారుస్తున్నారు. పదిహేనేళ్ల పైబడి వయసున్న బాలికలను వ్యభిచార కూపంలోకి దింపుతున్నారు. అంతకన్నా చిన్న వయసుంటే ఇళ్లల్లో పనులకు కుదిరిస్తున్నారు. పాపం పుణ్యం తెలియని పసిపిల్లలను నరకంలోకి నెట్టేస్తూ తాము మాత్రం డబ్బు సంపాదించుకుని జల్సాలు చేసుకుంటున్నారు. తెలంగాణ తోపాటు దేశంలోని ప్రతీ రాష్ట్రంలో ఈ చైల్డ్ ట్రాఫికింగ్ వ్యవస్థీకృతంగా కొనసాగుతోంది. బాధాకరమైన అంశం ఏమిటంటే ట్రాఫికర్ల చేతుల్లో చిక్కుకుని కనిపించకుండా పోతున్న పసిపిల్లల గురించి పోలీసుల వద్ద పెద్దగా సమాచారం ఉండక పోతుండటం. దీనికి కారణం ట్రాఫికర్ల నుంచి డబ్బు తీసుకుంటున్న తల్లిదండ్రులు స్వచ్ఛంధంగానే తమ పిల్లలను వారి వెంట పంపిస్తుండటం. నెలకు ఎంత డబ్బు వస్తోంది అని చూసుకోవటం తప్పితే తమ పిల్లలు ఎక్కడ? ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నారు? అన్న విషయాలను పెద్దగా పట్టించుకోక పోతుండటం. ఇలా చైల్డ్ ట్రాఫికింగ్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగులు దేశం మొత్తం మీద వందల్లో ఉంటాయని ఓ సీనియర్ పోలీసు అధికారే చెప్పటం గమనార్హం.

**- వెట్టి చాకిరి లోకి..**

ఈ ముఠాల చేతుల్లో చిక్కుతున్న బాలబాలికల్లో అధికశాతం మంది వెట్టి కార్మికులుగా మారుతున్నారు. పది నుంచి పదిహేను సంవత్సరాల వయసున్న బాల బాలికలను ఇటుక బట్టీలు, హెూటళ్లు, దాబాలు, గాజుల తయారీ పరిశ్రమలు, ప్లాస్టిక్ పరిశ్రమలు ఇలా పలు చోట్ల ఉద్యోగాలకు పెడుతున్నారు. ఇలా చేసినందుకు ఒక్కో పిల్లవానికి ఇంత అని ఆయా దుకాణాల యజమానుల నుంచి కమీషన్ల రూపంలో వేలకు వేలు దండుకుంటున్నారు. ఇక, ఆయా పరిశ్రమలు, హెూటళ్లు, దాబాల యజమానులు పిల్లలు ఉండటానికి వసతి కల్పిస్తున్నారు. రెండు పూటలభోజనం పెట్టి రోజుకు పదిహేను గంటలకు పెగా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. ఇన్నిన్ని గంటలు పని చేయలేమని ఎవరైనా అంటే వారిని శారీరకంగా హింసిస్తున్నారు.

**- బెగ్గింగ్ మాఫియా**

ఇక, తల్లిదండ్రులు మందలించారనో అడిగింది కొనివ్వలేదనో చదువుకోలేకనో ఇళ్లలో నుంచి బయటకు వస్తున్న బాల బాలికల్లో అధికశాతం మంది బెగ్గింగ్మాఫియా ఉచ్చులో చిక్కుకుంటున్నారు. ప్రతీ మెట్రోపాలిటన్ సిటీలో కొన్ని గ్యాంగులు చిన్నపిల్లలతో భిక్షాటన చేయిస్తూ డబ్బు సంపాదించుకుంటున్న విషయం బహిరంగ రహస్యమే. ఈ ముఠాల్లోని సభ్యులు ముఖ్యంగా రైల్వే, బస్ స్టేషన్ల వద్ద తిష్ట వేస్తూ చిన్నపిల్లలు ఎవరైనా వెంట పెద్దలు లేకుండా కనిపిస్తే వారి దగ్గరకు వెళతారు. ఎక్కడి నుంచి వచ్చింది? ఎందుకొచ్చింది? అన్న వివరాలు కనుక్కుంటారు. ఆ తరువాత టిఫినో భోజనమో పెటించి మాతోపాటు వస్తే ఉండటానికి చోటు చేయటానికి పని కల్పిస్తామని చెప్పి వెంట తీసుకెళతారు. ఆ తరువాత చిన్నపిల్లలను భిక్షాటనలోకి దింపుతున్నారు. ఆ పని చేయమని ఎవరైనా అంటే వారిని దారుణంగా హింసిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో డబ్బు ఎక్కువగా వస్తుందని పిల్లలను అంగవికలురుగా కూడా మారుస్తున్నారు.

**- వ్యభిచార కూపంలోకి..**

ఇక, పదిహేనేళ్ల వయసు దాటిన బాలికలను చైల్డ్ ట్రాఫికర్లు వ్యభిచార కూపంలోకి దింపుతున్నారు. ఒక్కో బాలికను అప్పగించినందుకుగాను యాభైవేల నుంచి లక్ష రూపాయల వరకు డబ్బు తీసుకుంటున్నారు. ఒక్కసారి ఇలా వ్యభిచార కూపంలో చిక్కుకుంటున్న బాలికలు దాని నుంచి బయట పడే దారి కానరాక నిత్యం నరకం అనుభవిస్తున్నారు. క్షణక్షణం భయం బతుకుతున్నారు. దీనిపై ఓ సీనియర్ పోలీసు అధికారితో మాట్లాడగా చైల్డ్ ట్రాఫికింగ్ కు చెక్ పెట్టటానికి ఆయా రాష్ట్రాల పోలీసులు, రైల్వ ప్రొటెక్షన్ ఫోర్స్‌తోపాటు వేర్వేరు విభాగాలకు సిబ్బంది పని చేస్తున్నట్టు చెప్పారు. అయితే, ఆశించిన స్థాయిలో ఫలితాలు మాత్రం రావటం లేదన్నారు. దీనికి ప్రధాన కారణం అధికశాతం మంది సిబ్బంది విధుల నిర్వర్తనలో అలసత్వాన్ని కనబరుస్తుండటమే అని నిర్వర్తనలో అలసత్వాన్ని కనబరుస్తుండటమే అని చెప్పారు. కొన్నిసార్లు పిల్లలను రక్షిస్తున్నా వారిని తరలించిన ట్రాఫికర్ల వివరాలు తెలియటం లేదని వివరించారు. అపుడపుడు ఆపరేషన్ ముస్కాన్ స్పెల్ పేర స్పెషల్ డ్రైవ్ల నిర్వహించటం వల్ల పెద్దగా ఫలితం ఉండదన్నారు. ట్రాఫికింగ్ ముఠాలపై నిరంతర నిఘా పెట్టి ఆయా రాష్ట్రాల పోలీసులు సమాచారం ఇచ్చిపుచ్చుకుంటూ పకడ్బంధీగా వ్యవహరిస్తేనే ఈ తరహా నేరాలకు కొంతలో కొంతైనా కళ్లెం వేయవచ్చని అభిప్రాయపడ్డారు.

**- నేటి నుంచి నుంచి ఆపరేషన్ ముస్కాన్**

తప్పిపోయిన అనాథలతోపాటు చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాల చేతుల్లో చిక్కుకున్న పిల్లలను రక్షించే లక్ష్యంతో వచ్చనెల 1వ తేదీ నుంచి రాష్ట్రంలో ఆపరేషన్ ముస్కాన్ మొదలు కానుంది. నెలరోజులపాటు ఇది కొనసాగనుంది. ఇలాంటి పిల్లలను కాపాడటంతోపాటు వారికి పునరావాసం కల్పించే లక్ష్యంతో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ జరపాలని ఆయా రాష్ట్రాల పోలీసు యంత్రాంగాలకు సూచించింది. దీనికి రాష్ట్ర మహిళా భద్రతా విభాగం నోడల్ ఏజన్సీగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో మహిళా భద్రతా విభాగం అదనపు డైరెక్టర్ జనరల్ చారు సిన్హా ఇటీవల వేర్వేరు శాఖల అధికారులతో సమావేశమయ్యారు.

చైల్డ్ ట్రాపికర్ల చేతుల్లో చిక్కుకుని నరకం అనుభవిస్తున్న పిల్లలను కాపాడటానికి 706 మంది పోలీసు సిబ్బందితో 121 సబ్డివిజనల్బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ఆయా శాఖల సిబ్బందితో కలిసి రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరుపనున్నాయి.